ప్రజాశక్తి

సోమవారం 22 జనవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మామిడి రైతుకు కష్టకాలం

- మిచౌంగ్ వల్ల 55 శాతం రాలిన పూత
- గతేడాది అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట
- తగ్గిన దిగుబడులు, ధరలు
- ఎన్టీఆర్ జిల్లాలో 55 వేల ఎకరాల్లో సాగు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

మామిడి పంటను ప్రకృతి విపత్తుల సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. గతేడాది కురిసిన అకాల వర్షాలు, అధిక మంచు వంటి వాతావరణ సమస్యల కారణంగా దెబ్బతిన్న మామిడి ఈ సంవత్సరం కూడా అలాంటి వైపరీత్యాల సమస్యలను ఎదుర్కొంటోంది. మిచౌంగ్ తుపాను ప్రభావం వల్ల వర్షాలు, ఈదురు గాలులకు తోటలు అతలాకుతలమయ్యాయి. దీంతో పాటుగా అధిక మంచు, పంటకు తగ్గ ఉష్ణోగ్రతలు లేకపోవడం వంటి సమస్యలు చుట్టూ కొట్టుమిట్టాడుతోంది. మిచౌంగ్ వల్ల దాదాపు 55 శాతం పంటలో పూత రాలి పోయింది. ఉష్ణోగ్రతలు, మంచు కారణంగా 45 శాతం పంటకు పూత ఆలస్యం కావడంతో మామిడి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. దీంతో పంట దిగుబడులు ఎలా ఉంటాయోనని ఆందోళనలు నెలకొన్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ రూరల్‌తో పాటు మైలవరం, విస్సన్నపేట, తిరువూరు, ఏకొండూరు, పెనుగంజిప్రోలు, వత్సవాయి, జగ్గయ్యపేట తదితర మండలాల్లో మామిడి సాగు చేస్తున్నారు. అడవి నెక్కలం, సూరంపల్లి, గొల్లనపల్లి, మాదలవారిగూడెం, కొండపావులూరు, వీరపనేనిగూడెం, మెట్లపల్లి, నున్న, రంగన్నగూడెం, మల్లవల్లి తదితర గ్రామాల్లో అధికంగా సాగు చేస్తున్నారు. బంగినపల్లి, రసాలు, (మిగతా 6లో)

బిసి సంక్షేమ శాఖలో

అడ్డగోలుగా డిప్యూటేషన్లు !

- ప్రీ మెట్రిక్ వార్డెన్‌కు పోస్టుమెట్రిక్ హాస్టల్లో బాధ్యతలు
- పరీక్షలకు ముందు బదిలీలపై తల్లిదండ్రుల్లో ఆందోళన

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

బిసి సంక్షేమ శాఖ వసతి గృహాల్లో వార్డెన్‌ల అడ్డగోలుగా డిప్యూటేషన్‌లు జరిగిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో తాజాగా జిల్లాల జరిగిన రెండు వసతి గృహాలకు వార్డెన్‌లను డిప్యూటేషన్ చేయడంతో జిల్లాలోని ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంటర్, పదో తరగతి పరీక్షుల సమీపిస్తున్న సమయంలో ఈ అడ్డగోలు డిప్యూటేషన్ విద్యార్థులపైన ప్రభావం చూపుతుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రీ మెట్రిక్ వసతి గృహ వార్డెన్‌లను పోస్టు మెట్రిక్ వసతి గృహాలకు బదిలీ చేయకూడదు. ఈ మేరకు గతంలో ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలోని అవనిగడ్డ, మొవ్వ, రెండు వసతి గృహాల్లో డిప్యూటేషన్‌లపై వార్డెన్‌లు నియామకాలు జరిగాయి. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ బదిలీలు చేపట్టడం వివాదంగా మారింది. మొవ్వ బిసి కళాశాల వసతి గృహం (ప్రీ మెట్రిక్)లో విధులు నిర్వమించే ఓ వార్డెన్‌ను ఈ నెల మూడో తేదీన బదిలీ చేశారు. ఏడో తేదీన జిల్లా అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. అవనిగడ్డ పోస్టు మెట్రిక్ హాస్టల్ వార్డెన్ బాధ్యతలు అప్పగించారు. అవనిగడ్డ హాస్టల్‌లో పని చేస్తున్న వార్డెన్‌ను ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తప్పించారు. అవనిగడ్డలో వసతి గృహంలో గత ఏడాది పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ట్రిబుల్ ఐటిలోనూ పలువురు విద్యార్థులు సీట్లు సాధించారు. తాజాగా పదో తరగతి పరీక్షలకు కొద్ది రోజులు ముందు మరో వార్డెన్‌ను నియమించడంపై (మిగతా 6లో)

గన్నవరం విమానాశ్రయంలో షర్మిలకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

షర్మిలకు గన్నవరంలో ఘనస్వాగతం

ఎనికేపాడు వద్ద కాన్వాయ్‌ను అడ్డుకోవడంతో ఆందోళన

ఎనికేపాడు వద్ద రోడ్డుపై బైటాయించిన నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం

ఎపి పిసిసి చీఫ్‌గా విజయవాడలో బాధ్యతలు చేపట్టేందుకు వైఎస్ షర్మిల ఆదివారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. కడప నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు విజయవాడ నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గన్నవరం విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం లభించింది. ఆమె వెంట కాంగ్రెస్ సీనియర్ నేత కెవిపి రామచంద్రరావు ఉన్నారు. అనంతరం ర్యాలీగా భారీ కాన్వాయ్‌తో విజయవాడ వెళ్తుండగా ఎనికేపాడు వద్ద పోలీసులు దారి మళ్లించడంతో ఉద్రిక్తతలకు దారి తీసింది. కాంగ్రెస్ నేతలు జాతీయ రహదారిపై బైటాయించి నిరసనకు దిగారు. కొద్దిసేపటి తరువాత అనుమతివ్వడంతో ఆందోళన సద్దుమణిగింది. ఈ సందర్భంగా వైసిపి సర్కారును ఉద్దేశించి వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని చూసి ప్రభుత్వం భయపడుతోందని, అందుకే తన కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు. పిసిసి మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగానే షర్మిల బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారన్నారు. తాము ముందే రూట్ మ్యాప్ అందజేశామని, అయినా పోలీసులు అడ్డంకులు సృష్టించారని ధ్వజమెత్తారు. ఇందుకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుంకర పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విధులకు హాజరుకాకుంటే అంగన్వాడీలను తొలగిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విధుల్లోకి రాని అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం నుండి తొలగింపు ఉత్తర్వులు జారీ చేస్తామని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం వారితో అనేకసార్లు చర్చలు జరిపిందని, వారి డిమాండ్లలో చాలావరకు ఆమోదించిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్, శాఖ పరంగా అధికారులు కూడా వారితో పలుమార్లు మాట్లాడినట్లు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ మేరకు కొంతమంది విధుల్లో చేరారని, వారిని మినహాయించి ఇంకా విధుల్లో చేరని వారికి తొలగింపు ఉత్తర్వులు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

సోమవారం తలపెట్టిన చలో సిఎంఒ కార్యక్రమానికి అనుమతి లేదంటూ మచిలీపట్నంలో నోటీసులు అందజేస్తున్న పోలీసులు

అంగన్‌వాడీల ఉద్యమంపై పోలీసుల ఉక్కుపాదం

ప్రజాశక్తి-విజయవాడ: నగరంలో పోలీసులు అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 41 రోజుల నుంచి సమ్మెలో భాగంగా నిరవధిక దీక్షలు చేస్తూ, వారి ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేస్తున్నా ప్రభుత్వంలో ఎటువంటి ఉలుకు-పలుకూ లేకపోవడంతో చేసేది లేక సోమవారం ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించాలని యూనియన్లు తలపెట్టిన కార్యక్రమంపై అటు ప్రభుత్వం, ఇటు పోలీసు వ్యవస్థ ఉక్కుపాదం మోపుతున్నారు. దొరికిన వారిని దొరికినట్లు ఆదివారం నాడే అరెస్టులు చేసి, సుదూరు పోలీస్టేషన్లకు ఎవరికీ తెలియని ప్రదేశంలో ఉంచుతున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు తన పని మీద సిపిఎం కార్యాలయానికి వచ్చే ఆయనను పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించి , కాపు కాసి ఆపార్టీ కార్యాలయం సమీపంలో బాబూరావును అరెస్ట్ చేసి, తెలియని ప్రదేశానికి తీసుకెళ్లారు. ఈయన ఆచూకి కోసం ఎంత ప్రయత్నించినా పోలీసులు వెల్లడించడం లేదని సిపిఎం నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.అలాగే జిల్లాలోని ఏ కొండూరు మండలంలో 10 మంది, లాగే గంపలగూడెంలో మరో ఐదుగురు అంగన్‌వాడీలను పోలీసులు ముందస్తుఅరెస్ట్ చేసి, పోలీస్టేషన్‌కు తరలించినట్లు తెలిసింది. ఇదే రీతిలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల పరిధిలో పెద్ద ఎత్తున అంగన్‌వాడీలను అరెస్టులు చేసి, ఆయా పోలీస్టేషన్లకు తరలించినట్లు యూనియన్ల నేతలు వివరిస్తున్నారు. సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యాలయాలు, ఆయా జిల్లాల కార్యాలయాలు, సిఐటియు,ఎఐటియుసి, ఐఎఫ్‌టియు కార్యాలయాల వద్ద పోలీసు బలగాలు భారీ సంఖ్యలో ఆదివారం సాయంత్రం నుంచే మోహరించి ఆపార్టీల శ్రేణులను, అంగన్‌వాడీలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మరొక వైపున భారీ మొత్తంలో విజయవాడలో 1500 మంది వరకు పోలీసులను మోహరింప చేసినట్లు స్వయంగా నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా వెల్లడించడం, మరొక వైపున దొరికిన నేతలను దొరికినట్లు రెండవ కంటికి కూడా తెలియనీయకుండా దూర ప్రాంతాలకు తరలింప చేయడం ప్రభుత్వం అంగన్‌వాడీల ఉద్యమంపై, వారి సమ్మెపై తీవ్రమైన దమనకాండను ప్రయోగిస్తుందని ఆయా రాజకీయ, కార్మిక, ప్రజాసంఘాల నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెతుతున్నారు. ఇటువంటి అరెస్టులు, దాడులు, ఉద్యమాలను నిలువరించలేవని, ఎన్ని వత్తిడులు ఎదురయినా ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని యూనియన్ల నేతలు తెలుపుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించేంత వరకు ఎన్ని ఆటంకాలు, వత్తిడులు, బెదిరింపులు, అరెస్టులు, లాఠీ చార్జీలు ఎదురయినా ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని నేతలు, అంగన్‌వాడీలు స్పష్టం చేస్తున్నారు.

విస్సన్నపేటలో కులగణన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలోని నరసాపురం, తాతకుంట్ల గ్రామ సచివాలయం యుద్ధ ప్రాతిపదికన కుల గణన నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.వెంకటరమణ, సచివాలయ, సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ గాంధీ సెంటర్‌లో ఆదివారం పట్టణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. నందిగామ మున్సిపల్ ఎఇ ఫణి శ్రీనివాసరావు, వైద్యులు పాల్గొన్నారు.

మనుగడ కోల్పోతున్న ప్రాంతీయ పార్టీలు

ప్రజాశక్తి - మైలవరం : ప్రజాస్వామ్యం కోసం ప్రాంతీయ పార్టీలకు పట్టం కట్టిన ఓటర్లు నేడు ప్రాంతీయ పార్టీలు తమ మనుగడను కోల్పోతున్నాయని మైలవరం మాజీ ఎమ్మెల్యే జేష్ట రమేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విలువలు విశ్వసనీయత ప్రస్తుత రాజకీయ నేతలలో పూర్తిగా లోపించాయని ఆరోపించారు. స్థానిక నేతల, ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాతీర్పుతో ప్రక్షాళన జరిగితేనే నేతలకు సరైన గుణపాఠం కలుగుతుందని అన్నారు.

'వైసిపి పాలనతో రాష్ట్రంలో సంక్షోభం'

ప్రజాశక్తి - వత్సవాయి : జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షోభం నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని భీమవరం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ టిడిపి, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఇంజం రామారావు, కొత్తా వైకుంఠ రావు, షేక్ మజీద్, వసంత శ్రీనివాసరావు, ధర్మరాజు, చెన్న బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.బి

24న కంచికచర్లలో మండల సమావేశం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం 24న స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.శిల్ప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన జరిగే సమయంలో జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొంటారన్నారు. అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

'నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి'

ప్రజాశక్తి - విసన్నపేట : ఆర్‌బిఐ మూలకారకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫొటో కరెన్సీపై ముద్రించాలి తప్ప ఏ దేవతా, దేవుళ్ళ ఫోటోలు ముద్రించకూడదని జై భీమ్ క్షేత్రం అధ్యక్షులు రావణ్ బ్రహ్మ కోరారు. అంబేద్కర్ పొందుపరిచిన రిజర్వేషన్ ద్వారా పదవులు పొంది, ఉద్యోగాలు పొందుతున్న ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఫొటో భారత దేశ కరెన్సీ పైన ముద్రించేందుకు డిమాండ్ చేయాలని కోరారు.

నందిగామ, జగ్గయ్యపేటలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో టిడిపి ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో కరపత్రాలు ఆదివారం నాయకులు పంపిణీ చేశారు. లీడర్ శాఖమూరి స్వర్ణలత, పోల్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ కత్తురాజుల శ్రీనివాసచారి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పంగా సతీష్, బూత్ కన్వీనర్ వడ్డెల్లి అంజిబాబు, సీనియర్ నాయకులు శాఖమూరి వంశీధర్, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగిందని జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ శ్రీరాం రాజగోపాల్ ధ్వజమెత్తారు. ఆదివారం పట్టణంలోని 28, 29, 30 వార్డులలో ఎర్ర కాలవ కట్టమీద బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలు విసిగి పోయారని పేర్కొన్నారు. వార్డులలో ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, కొల్లి మార్షల్ స్టాలిన్, షేక్ సిరాజున్ సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

జగ్గయ్యపేటలో

మైలవరంలో సంతకాల సేకరణ పత్రాలు చూపుతూ...

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఐసిడిఎస్ ప్రాజెక్టు యూనియన్ నాయకులు టి.మధు కుమారి మాట్లాడారు. అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ నాయకులు అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మైలవరంలో 41వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లక్ష సంతకాలు సేకరించి ప్రదర్శనగా ఉంచారు. అనంతరం విజయవాడలోని రాష్ట్ర నాయకత్వానికి పంపించారు. సమ్మె శిబిరాన్ని ఎపి ఎన్జీవోస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. సంఘం అధ్యక్షులు రఘుపతి రూ.10,116లను అంగన్వాడీలకు అందజేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.గంగరాజు, మండల అధ్యక్షులు తిరుపతిరావు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల యూనియన్ నాయకులు పాలగిరి వెంకటేశ్వర రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శిలు సిహెచ్.సుధాకర్, య.మహేష్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పుష్పకుమారి, శారద, నిర్మల, బుల్లెమ్మ, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మద్దతిచ్చి మాట్లాడారు. అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** అంగన్వాడీ ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మద్దతు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి సమస్యల పరిష్కరించాలని లేని యెడల తీవ్రమైన ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** జగనన్నకు చెబుదాం పేరుతో సేకరించిన కోటి సంతకాల పేపర్లతో నినాదాలు చేశారు. తాడేపల్లి కార్యాలయంలో కోటి సంతకాలతో జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమమాన్ని జయప్రదం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బలగాని వెంకటేశ్వరరావు, జెట్టి వెంకటేశ్వ రరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ నాయకులు పి.పద్మ, సుశీల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతూ...

తిరువూరులో సంతకాల సేకరణ పత్రాలు చూపుతూ...

విస్సన్నపేటలో

కేశినేని నాని, స్వామిదాస్ గెలుపునకు కృషి

ప్రజాశక్తి - తిరువూరు : పార్టీ అధిష్టాన నిర్ణయమే శిరోధార్యంగా వచ్చే ఎన్నికల్లో విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్(నాని), తిరువూరు నియోజక వర్గ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ గెలుపు కోసం విస్తతంగా కృషి చేస్తామని వైసిపి తిరు వూరు నియోజక వర్గ కాపు సామాజిక ముఖ్య నాయకులు స్పష్టం చేశారు. తిరు వూరులో శ్రీసూర్య రెస్టారెంట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ముఖ్య నేతల సమా వేశం జరిగింది. ఇటీవల టిడిపి నుండి వైసిపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్‌కు, ఎంపి శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే రక్షణనిధి రెండుసార్లు విజయం సాధించేందుకు తీవ్రంగా కృషిచేసిన కాపులకు తగు ప్రాతినిధ్యం ఇవ్వకపోగా, అనేక సందర్భాల్లో అవమా నపర్చేలా రక్షణనిధి ప్రవర్తించిన తీరును పలువురు నాయకులు తప్పుపట్టారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు వెలు గోటి ఆదినా రాణ, పసుపులేటి శేఖర్ బాబు, నియోజకవర్గ కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు పాల్గొన్నారు.

సమావేశమైన వైసిపి నాయకులు

వైసిపి పాలనతో విసిగిపోయారు : దేవదత్

ప్రజాశక్తి - తిరువూరు : అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాల జగన్ అరాచక పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి పరిపాలనను పూర్తిగా విస్మరించారని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ఆరోపించారు. ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసం సష్టిస్తూ రాష్ట్ర అభివద్ధిని 30 ఏళ్లల పాటు వెనక్కి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడు అధి కారంలోని దించేద్దామని ప్రజలందరూ ఎదురుచూస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు మోదు వెంకటేశ్వరరావు, షేక్ హుస్సేన్, మురళి, కామాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శావల దేవదత్

అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విటిపిఎస్ కొత్త గేటు ట్రెనింగ్ కాలేజీ వద్ద సుమారుగా 35 నుండి 40 సంవత్సరాలు కలిగిన ఒక పురుషుడి మతదేహం చెట్టుకు వేలాడుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పూర్తిగా పాడైపోయి ఉన్న ఆ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు తమిళనాడుకు చెందిన వైరుకన్నుగా గుర్తించారు. మృతుని తండ్రి పేరు కృష్ణమూర్తి అని అతను రాడ్ బిల్డింగ్ పనిచేస్తాడని స్థానిక విఆర్ఒ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రాబోయే ఎన్నికల్లో వైసిపిని ఓడించాలి : టిడిపి

జగ్గయ్యపేట: బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూర్తిగా హరించిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, అంబేద్కర్ విగ్రహాన్ని అతి గొప్పగా నిలి పానని చెప్పు కుంటుంటే రాష్ట్ర ప్రజలం దరూ దిగ్భ్రాం తులై చూస్తు న్నారని ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ అన్నారు. పట్టణంలోని రఘురాం గృహంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రఘురాం మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం అని ఆదాయాలు పెరగలేదని పేర్కొన్నారు. రూ.13లక్షల కోట్ల అప్పులు చేశారని, ఉద్యోగాలు రాలేదని, ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయని, కరెంటు ఛార్జీలు 8 సార్లు పెంచారు. సంక్షేమం అనే ముసుగులో జగన్ సంక్షోభాన్ని సష్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు గింజుపల్లి రమేష్, గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకష్ణారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి షేక్ అన్వర్, మాజీ సర్పంచ్ యానాల గోపి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నెట్టె ం రఘురాం

నృత్య పోటీల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జాతీయ స్థాయిలో కూచిపూడి, భరత నాట్యం నృత్య పోటీల నిర్వహణ జగ్గయ్యపేట పట్టణంలో ఈ నెల 25వ తేదీన నిర్వహిం చారు. జరుగుతున్న సందర్భం గా ఈ నృత్య పోటీలకు సంబం ధించిన వాల్ పోస్టర్‌ని ప్రభుత్వ విప్, తిరుమల తిరుపతి దేవ స్థానం డైరెక్టర్, స్థానిక ప్రభుత్వ శాసన సభ్యులు సామినేని ఉదయభాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇటువంటి సాంస్కృతిక జాతీయ స్థాయి పోటీల నిర్వహించేవారికి ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా సత్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ సంస్థ మేనేజ్‌మెంట్ ఓగిరాల రామకష్ణ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతములో కళలు అంతరించి పోకూడదన్న ఉద్దేశ్యంతో సత్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ సంస్థ వారు జనవరి1, 2023 నుండి జగ్గయ్యపేట పట్టణంలో విద్యార్థులకు కూచిపూడి, భరతనాట్యం నేర్పేందుకు సాంస్కతిక శాఖ ద్వారా పాఠశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దశదిశల జగ్గయ్యపేట పేరు ప్రఖ్యాతలు జాతీయ స్థాయిలో ప్రతిబింబించేలా సంస్థ వారిచే మొట్ట మొదటిసారిగా జాతీయస్థాయి కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శన పోటీలు ఈ నెల 25వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సామినేని ఉదయభాను

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడలు శనివారంతో ముగిశాయి. బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన ఫైనల్ పురుషుల క్రికెట్ పోటీలో బుద్ధవరం 2 కొండపావులూరు జట్టుపై విజయం సాధించింది. అలాగే వాలీబాల్ విభాగం లో కేసరపల్లి 1 జట్టు కొండ పావులూరు పై గెలుపొందింది. మహిళల విభాగంలో తెంపల్లి జట్టు గెలిచింది.షటిల్ బాడ్మింటన్ లో చిన్న ఆవుటపల్లి జట్టు కేసరపల్లి 1పై గెలిచింది. మహిళలు విభాగంలో బుద్దవరం 2 జట్టు గన్నవరం పై గెలుపొంది ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించాయి.ఖో ఖో పురుషుల విభాగం లో బుద్ధవరం 2 జట్టు గన్నవరం 2 పై గెలిచింది. మహిళల విభాగం లో కేసరపల్లి 2 చిక్కవరం పై గెలిచి ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచాయి. కబడ్డీ పురుషుల మహిళల విభాగం లో గన్నవరం 1 జట్టు కొత్తగూడెం పై గెలిచి ప్రథమ ద్వితీయ స్థానాలు పొందాయి. కబడ్డీ పురుషుల విభాగంలో పురుషోత్త పట్నం జట్టు ముస్తాబాద జట్టు పై విజయం సాధించింది. శనివారం రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు అతిథులుగా విచ్చేసిన గన్నవరం యం. పి.పి అనగాని రవి, జడ్. పి . కో ఆప్షన్ సభ్యులు ఎమ్ డి గౌసాని, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ తోట కరుణ,గన్నవరం కేసరపల్లి సర్పంచ్ లు సౌజన్య, మౌనిక,యం. ఆర్.ఓ నరసింహారావు,తోట వెంకయ్య లచే విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో యండిఓ సత్యకుమార్, ఈ ఓ పి ఆర్.డి వెంకటేశ్వరమ్మ కె.వి.ఆర్

బహుమతులు అందజేస్తున్న ఎంపిపి

క్రీడా సంఘం కార్యదర్శి కె. వి.ఆర్.కిషోర్, మండల పరిషత్ సభ్యులు రవి భాగ్యరాజు, కరీముల్లా బ్రాండ్ అంబాసిడర్ యస్. కె. గౌసాని, డి నాగ ప్రత్యూష, గన్నవరం మండల క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, బాపూజీ, అనీల్ కుమార్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం నియోజకవర్గం కరగ్రహారం గ్రామంలో దళితవాడకు చెందిన 54 కుటుంబాలు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి కొల్లు రవీంద్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు అధ్యక్షులు గ్రూపు సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు కుంచే నాని, మండల ప్రధాన కార్యదర్శి నీలం రామకృష్ణ, మాజీ హాస్పిటల్ చైర్మన్ తలారి సోమశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, బుర్రా బాలాజీ, బత్తిన నాగరాజు, పంచకర్ల శివ జీ, మాజీ ఎస్సి నాయకులు యువరాజు పాల్గొన్నారు.

దళితులకు యార్లగడ్డ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి లేదని అవాకులు చెవాకులు పేలుతున్న గన్నవరం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావ్ నోరు అదుపులో పెట్టుకో అని బాపులపాడు మండలం లోని దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మండల కేంద్రమైన బాపులపాడు లోని వై యస్ ఆర్ పార్టీ కార్యాలయంలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్ మూర్తి అధ్యక్షతన సమావేశం నిరించారు.ఈ సమావేశంలో పలువురు యార్లగడ్డ వెంకట్రావ్ పై ఆగ్రహా వేశాలు వ్యక్తం చేశారు.జగన్మోహన్ రెడ్డి ప్రపంచ దష్టిని ఆకర్షించే ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి సంచలనం సష్టించారన్నారు. అలాంటి జగన్మోహన్ రెడ్డిని విగ్రహాన్ని తాకే అర్హత లేదు అంటూ మాట్లాడడం తగదన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఒక జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టారనీ, ఆయనకు అంబేద్కర్ మీద దళితుల మీద ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బాపుల పాడు మండల అధ్యక్షుడు నక్క గాంధీ, దళిత నాయకులు దయాల విజయ నాయుడు,కొమరవల్లి గంగాభవాని, కొడాలి సత్య ప్రభాకర్, ఉసా జయ ప్రసాద్ పాల్గొన్నారు.

లక్ష్మీప్రసాద్ సేవలు స్ఫూర్తిదాయకం

- దెందులూరు ఎంఎల్ఎ అబ్బయ్యచౌదరి

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : మట్టా లక్ష్మీ ప్రసాద్ మరణం పార్టీకి గ్రామానికి తీరని లోటని దెందులూరు ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదపాడు మండలం వసంతవాడ గ్రామానికి ఉప సర్పంచ్ గా, గోగుంట సొసైటీ డైరెక్టర్ గా పనిచేసిన మట్టా లక్ష్మీ ప్రసాద్ దశదినకర్మ సందర్భంగా ఆదివారం వసంతవాడ గ్రామంలో సంతాప సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ లక్ష్మీ ప్రసాద్ మరణం తమను కలిసివేశిందన్ని గ్రామంలో రాగానే ఎంతో ఆప్యాయతతో పలకరించి పార్టీకి అండగా ఉండేవా రన్నారు. ఆయన సేవలు స్ఫూర్తిదాయకం అని అన్నారు. కుమారుడు మట్టా నాని, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సంతాప సభలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాద్, దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన కనక దుర్గా ప్రసాద్,

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి

సంభంగి శ్రావణ్ కుమార్ , కత్తుల రవి, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, మాజీ మంత్రి మరడాని రంగారావు, చింతల కష్ణ తదితరులు పాల్గొని మట్టా లక్ష్మీ ప్రసాద్ సేవలను కొనియాడారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : హెల్పింగ్ స్పాట్ సంస్థ మచిలీపట్నం నారాయణపురంలో నివసిస్తున్న పిల్లలకు ఆదివారం వీకెండ్ చారిటీ పేరుతో పౌష్టిక ఆహారం, గుడ్లు, పళ్ళు అందించింది. ఈ ప్రోగ్రాం ప్రతి ఆదివారం జరుగుతుందని, దీని ద్వారా స్లం ఏరియాలో నివసించే పిల్లలకు మంచి ఆహారం అందించాలి అన్నదే మా ముఖ్య ఉద్దేశం అని సంస్థ డైరెక్టర్ ఉమామహేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్పాన్సర్ చేసిన మచిలీపట్నం మాజీ మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ కి, ఫ్రూట్ స్పాన్సర్ చేసిన చైతన్య కాలేజీ ప్రిన్సిపాల్ హరీష్ బాబు కి కతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ హెల్పింగ్ స్పాట్ సంస్థ నిర్వహించే వీకెండ్ చారిటీ కార్యక్రమంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ సభ్యులు, తోట మనోహర్, హెల్పింగ్ స్పాట్ సభ్యులు సుకన్య, నజీర్, షరీఫ్, చందు, మానస, మాధురి తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : హై 5యూత్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలుగా కొల్లివర అనసూయకు నియామక పత్రాన్ని ఆదివారం హై 5యూత్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు డాక్టర్ గోట్రు నాగబాబు అందజేశారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ మండలంలో పేదవారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. హై 5యూత్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు కళివరపు రంగారావు, నూకతోటి నాగరాజు , ప్రతిపాటి రవి, జై భీమ్ యువజన సేవా సంఘం సభ్యులు పాగోలు హరిష్ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కో ఆప్షన్ సభ్యులు నిర్వాహకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నవచైతన్య కళా సంక్షేమ సంఘం నిర్వాహకులు దిరిశం బాలకోటయ్య ఆధ్వర్యంలో అవనిగడ్డ ఏడవ వార్డులో మూడవ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఏడో వార్డులోని షాది ఖానాలో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కేంద్రాన్ని మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష ప్రారంభించారు. ఈ సందర్భంగా నజీర్ భాష మాట్లాడుతూ బాలకోటయ్యకు అలాగే షాది ఖానా నిర్వాహకులకు కతజ్ఞతలు తెలియజేస్తూ సంస్థ నిర్వాహకులు ఇచ్చే సర్టిఫికెట్ వలన చేదోడు పథకం లబ్ధి పొందటానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి పొందటానికి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ బాబావాలి, కుట్టు శిక్షణ ట్రైనర్ కోట రమాదేవి, కమిటీ సభ్యులు షేక్ తస్లీమ్ మున్నీసా ముక్తార్ ఉన్నీసా పర్వీన షాహినాళ్ళతోపాటు శిక్షణ పొందేందుకు వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతపై దాడి

ప్రజాశక్తి-గన్నవరం : టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు అనుచరుడు కాసరనేని రంగబాబుపై గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం దాడి చేశారు. దాడిలో గాయ పడిన రంగబాబు ను చికిత్స నిమిత్తం చిన్న ఆవుటపల్లి పిన్నమనేని సిద్దార్థ ఆసుపత్రిలో చేర్పించారు. రంగబాబు కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉన్నారు. ఇటీవలే టిడిపిలో చేరారు. యార్లగడ్డ కు ముఖ్య అనుచరుడుగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది యువకులు అకస్మాత్తుగా ఆయనపై దాడి చేసి కొట్టడం సంచలనం రేపింది. రాజకీయ వివాదాల నేపథ్యంలో ఈ దాడి జరిగిందా? రియల్ వ్యాపారంలో ఏదైనా సమస్య వచ్చి దాడి జరిగిందా? అన్న వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. రంగబాబు పై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్టీఆర్ బొమ్మ వద్ద టీడీపీ యువకులు ఆందోళన నిర్వహించారు. కొంతమంది దుష్ట శక్తులు కావాలని దాడికి పాల్పడ్డారని, పోలీసులు రంగంలోకి దిగి నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్సై నవీన్ కుమార్ కేసు పరిశీలిస్తున్నారు.

సహాయం అందజేస్తున్న శ్యామ్ కిషోర్ నాయుడు

రోగికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని గణేశ్వరం గ్రామానికి చెందిన చార్లగడ్డ సుబ్బారావు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆదివారం ఆ గ్రామం వెళ్లి సుబ్బారావును పరామర్శించి ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో తోట సాయిబాబు, తోట నరసింహానాయుడు, పులిగుజ్జు పెద్దబాబు, మేడికొండ ధనరాజు, విరాట్ శాస్త్రులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో బాలశౌరి భేటీ

కార్యకర్తలతో కలసి భోజనం చేస్తున్న బాలశౌరి

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రస్తుతం మచిలీపట్నం ఎంపీగా ఉన్న వల్లభనేని బాలశౌరి ఇటీవల తన ఎంపీ పదవికి రాజీనామా సమర్పించి హైదరాబాదులో పవన్ కళ్యాణ్ తో రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చలు జరిపిన విషయం అందరికీ తెలిసిందే. అయితే తన కుటుంబ ఆరాధ్య దైవమైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మోపిదేవి లో ఆదివారం దర్శించుకున్నారు. తదుపరి తాను జనసేనలో చేరబోతున్నట్లు ప్రకటించి పెడన, అవనిగడ్డ, మచిలీపట్నం నియోజకవర్గాల్లో తన అభిమానులు అందర్నీ ఆదివారం మోపిదేవిలో కలవడంతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. వేలాదిగా అభిమానులు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జనసేన నాయకులు చిలకలూరి పాపారావు వారందరికీ మోపిదేవి టోల్గేట్ వద్ద మామిడి తోటలో విందు ఏర్పాటు చేశారు. అభిమానులతో పాటు బాలశౌరి కూడా ఆతిథ్యం స్వీకరించడంతో అవనిగడ్డ జనసేన టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల రేసులో చిలకలపూడి పాపారావు ముందుకు దూసుకుపోతున్నారని జనసేన కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో వెలంపల్లి

సెంట్రల్‌లో గెలుపు తథ్యం : వెలంపల్లి

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 64వ డివిజన్లో పశ్చిమ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు గడపగడపకు ప్రచారం ప్రారంభించారు. వెలంపల్లి మాట్లాడుతూ పథకాలకు ఆకర్షితులై ప్రతి ఒక్కరూ సిఎం జగన్ వైపు ఉన్నారని మల్లాది విష్ణు తాను కలిసి పని చేస్తామని ఎమ్మెల్యే మల్లాది విష్ణు సూచనల మేరకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని టిడిపి రౌడీయిజానికి భయపడే పరిస్థితి లేదని సెంట్రల్ నియోజకవర్గంలో వైసిపి గెలుపే తమ అజెండా అని అన్నారు. 64వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రగొల్ల తిరుపతమ్మ శ్రీరాములతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రూహుల్ల, ఫైబర్ కేబుల్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి తదితర వైసిపి కార్పొరేటర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు పెన్షన్ పెంచాలి

మాట్లాడుతున్న ఎం.కుటుంబరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: డబ్బు కళాకారులకు పెన్షన్ రూ.3 వేల నుండి రూ.5 వేలు పెంచాలని ఎన్టీఆర్ జిల్లా డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి ఎం.కుటుంబరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఆదివారం గ్రామ డప్పు కళాకారుల సంఘం సమావేశం డబ్బు కళాకారుల సంఘం నాయకులు కూచిపూడి చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం.కుటుంబరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ డప్పు కళాకారులకు పెన్షన్ అర్హత వయసు 50 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలకు తగ్గించాలని, వయసుతో సంబంధం లేకుండా డప్పు, గజ్జలు, డ్రస్సులు ఇవ్వాలని, ప్రతి మండల కేంద్రంలో డప్పు కళాకారులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులను పాత పద్ధతి ప్రకారం ఏ జిల్లాలో ఆ జిల్లాకు ఇవ్వాలని, తదితర డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో డబ్బు కళాకారుల సంఘం సభ్యులు పి.సంజీవరావు, వై.గురవయ్య, కె.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కులగణనకు సర్వర్ల మొరాయింపు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్నికల నేపథ్యంలో కులగణన సర్వే వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున 5:30 నుంచి రాత్రి 10 గంటలు దాటిన కులగణన సర్వే కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కులగణన సర్వే కొనసాగిస్తున్నారు. నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలని వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిపై అధికారుల ఒత్తిళ్లు పెరిగాయని, సర్వర్ బిజీగా ఉండి పలుచోట్ల యాప్ మొరాయిస్తోందని వాపోతున్నారు. ఒకచోట సర్వర్ పని చేస్తే మిగతా వాలంటీర్ మొత్తం ఆ ప్రాంతానికి వచ్చి సర్వే నిర్వహిస్తున్నారు. యజమాని, వాలంటీర్ వేలిముద్రలు అప్‌లోడ్ కావడం లేదు. ఒక్కో వ్యక్తి వద్ద వివరాల నమోదుకు అరగంటకుపైగా సమయం పడుతోందని సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వాపోతున్నారు. కొందరైతే ఉదయం నుంచి 2 కుటుంబాల వివరాలే నమోదు చేయడం గమనార్హం. రాత్రి వేళల్లో ఈ సర్వేలు ఏంటని కొందరు వాలంటీర్లను విసుక్కుంటున్నారు.

'వైసిపిని సాగనంపితేనే రాష్ట్రాభివృద్ధి'

ప్రజాశక్తి- నందిగామ : వైసిపి ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామ పట్టణం కాకాని నగర్‌లో ఆదివారం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఒక ప్రకటనలో విమర్శించారు. ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలు రాలేదు అని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ ఛార్జీలు , కరెంట్ ఛార్జీలు పెంచారని,చెత్తపై పన్ను వేసిన చెత్త ప్రభుత్వం గా చరిత్రలో నిలిచిపోతారన్నారు.

దర్గాను సందర్శించిన సిపి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : కొండపల్లి హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గాను విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరానా టాటా సందర్శించారు. ఆయనకు స్వాగతం పలికి ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా సన్మానించారు. పోలీస్ శాఖ నుండి చాదర్‌ను కమిషనర్ సమర్పించారు. ఈ సందర్భంగా దర్గాలో అజ్మీర్ పీఠాధిపతి సుల్తాన్ హుస్సేన్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు ఎసిపి హనుమంతరావు, సిఐలు పాల్గొన్నారు.

దర్గాలో కాంతిరానా టాటా

'జనసేన, టిడిపిలను గెలిపించాలి'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన టిడిపికి పట్టం కట్టాలని జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఇంటింటికి రాబోయే మన జనసేన టిడిపి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా 55వ డివిజన్‌లో అధ్యక్షులు సోమి గోవింద్, డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కంసాలిపేట నుండి ఆరంభించి పలు ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మీడియాతో మాట్లాడుతూ జగన్ ఎవరికైనా ఒక ఇంటికి ఒక పథకం ఇస్తే వారి మీద 12 రకాల పన్నులు వేసి వేధిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెంటి ఆది, సోమి మహేష్, డాక్టర్ శ్రీనివాసరావు, వడ్డాది రామకష్ణ, పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న పోతిన మహేష్

రామ్మూర్తి సేవలు నిరుపమానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ ఎమ్మెల్సీ రావు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి సేవలు నిరుపమానమని ఏపి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం చిట్టినగర్‌లో గల విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో యన్‌టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో మాజీ శాసన మండలి సభ్యులు, విశ్వబ్రాహ్మణ జాతి ప్రముఖులు రావు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి 132వ జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొని ముందుగా గానాల రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు పొందుతున్న రాజకీయ, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఆయన కృషి ఫలితమే అన్నారు. సభకు యన్‌టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగ సంఘ అధ్యక్షులు కోసూరి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భవిరి శంకర్ నాథ్, అంతర్జాతీయ మిమిక్రీ ఆర్టిస్టు భవిరి రవి, తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీకాంత్, తదితరులు

'నిత్యం' ఆయిల్ ట్రేడర్స్ అవుట్‌లెట్ ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : గొల్లపూడి హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిత్యం ఆయిల్ ట్రేడర్స్ అవుట్ లెట్‌ను పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన, కల్తీ లేని నూనెలను విక్రయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నిత్యం ఆయిల్ ఆరోగ్యానికి ఎంతగానో ఉపకరిస్తుందని ఎమ్మెల్యే వెలంపల్లి పేర్కొన్నారు. అనంతరం అవుట్ లెట్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వంట నూనెలను ఆయన పరిశీలించి వాటి నాణ్యత వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిత్యం ఆయిల్స్‌కు మార్కెట్లో మంచి పేరు ఉందన్నారు. నాణ్యమైన కల్తీ లేని వంట నూనెలను విక్రయిస్తూ కస్టమర్ల ఆదరణ పొందడం శుభ సూచకమని ఆయన పేర్కొన్నారు. నిత్యం ఆయిల్ అవుట్ లెట్ నిర్వాహకులు గంగాధర్, మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్‌వి హరినాథ్‌లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా తాము నిత్యం ఆయిల్స్ విక్రయిస్తూ మార్కెట్లో పేరు ప్రతిష్టలు సంపాదించామని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలలో తమ రిటైల్ అవుట్ లెట్లను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపి ఆయిల్స్ ట్రేడ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సన్నపురెడ్డి పెంచులు రెడ్డి, ఏపి ఫుడ్ సేఫ్టీ, కంట్రోలర్ డైరెక్టర్ నూతలపాటి పూర్ణచంద్రరావు, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ కొనకళ్ల విద్యాధరరావు, ఐబిఎజె ఉపాధ్యక్షులు బొర్రా మల్లేశ్వరరావు, రాకేష్ అలమండ, పరుచూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ఆయిల్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ వెలంపల్లి

కేశినేని నానిపై బుద్ధా వెంకన్న ధ్వజం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మొన్నటి వరకూ చంద్రబాబు అనుచరుడుగా వున్న కేశినేని శ్రీనివాస్ (నాని) ఇవాళ దేవినేని అవినాష్ అనుచరుడుగా మారాడని మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న ఘాటుగా విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దొంగ రశీదు పుస్తకాలు తయారు చేయించి ఫైనాన్స్ కంపెనీకి కోట్ల రూపాయలు ఎగనామం పెట్టిన కోవర్టు నాని అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు కేశినేని నానిని మెడబట్టి గెంటాడు అనేది నిజమన్నారు. బాలయోగి ఆస్తులు కాజేసింది కేశినేని నాని అని చిన్న పిల్లాడిని అడిగినా చెపుతాడని,దళిత వ్యక్తి ఆస్తులు కాజేసి ఏ మోహం పెట్టుకుని అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లావు నాని అంటూ ప్రశ్నించారు. కేశినేని నాని వెనుక నందిగామలో పదిమంది లేరని,ఎన్నికల తరువాత వైసీపీ కేశినేని నాని సహా ఖాళీ అయిపోతుందని అన్నారు. కేశినేని నాని బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకి తెరపడిందన్నారు.అన్న వదిలిన బాణం షర్మిల ఇప్పుడు రివర్స్ అయిందన్నారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు కామా దేవరాజు, కొట్టేటి హనుమంతరావు, వల్లభనేని ప్రసన్నలక్ష్మి, పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుద్దా వెంకన్న తదితరులు

శ్రీవాహినిలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో ఆఖరి సంవత్సర విద్యార్థులకు ప్రముఖ వ్యాపార ప్రక్రియ పరి వర్తన సంస్థ సదర్లాండ్ ప్రాంగణ ఎంపికలను ఆదివారం నిర్వహించింది. ఈ ఎంపికలలో మొత్తం 215 మంది విద్యార్థులు పాల్గొనగా 18 మంది విద్యార్థులను ఎంపిక చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పోట్రు మనోజ్ కళ్యాణ్, శిక్షణ, ప్రాంగణ ఎంపికల సమన్వయకర్తలు షేక్ షరీఫ్, ఎం.హెచ్.ఎస్ ప్రసాద్ పాల్గొని ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.

'టిడిపితోనే మైనార్టీలకు న్యాయం'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మైనార్టీలకు చంద్రబాబు పాలనతోనే న్యాయం జరుగుతుందని టిడిపి పశ్చిమ మైనార్టీ నాయకులు ఎం.ఎస్.బేగ్ అన్నారు. ఆదివారం టిడిపి పశ్చిమ కార్యాలయంలో బేగ్ సారథ్యంలో పశ్చిమ నియోజకవర్గం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో మైనారిటీల ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. బేగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబు మైనారిటీలకు దుల్హన్ పథకం ద్వారా ఎంతో మంది పేద కుటుంబాల ఆడపిల్లలకు అండగా నిలిచారని అన్నారు. టిడిపి నియోజకవర్గ మైనారిటీ సెల్ టీమ్, టీడీపీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - నందిగామ : మాగల్లు గ్రామంలోని వృద్ధాశ్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోవెలమూడి సురేష్ కుమారుడు కోవెలమూడి హరికృష్ణ జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు షేక్ కరీముల్లా, వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బ్లడ్ ఇన్ఫెక్షన్, లంగ్స్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న వ్యక్తికి దీవెన ఫౌండేషన్ తనవంతు ఆర్థిక సహాయం అందజేసింది. గాంధీనగర్‌కు చెందిన సుధీర్ డ్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఈ వ్యక్తి బ్లడ్ ఇన్ఫెక్షన్, లంగ్స్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ ఇప్పటికే చాలా ఖర్చు చేసి ఉన్నారు. చికిత్సకు సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించగా ఆదివారం దీవెన ఫౌండేషన్ విజయవాడ పోలీస్ వారి తరఫున రూ.10 వేలు గూడ్స్ సభ్యులు ట్రాఫిక్ కానిస్టేబుల్ కిషోర్, ధనలక్ష్మి హాస్పిటల్‌కి వెళ్లి అందజేశారు. ఫౌండేషన్ సభ్యులకు బాధితుని తండ్రి కృతజ్ఞతలు తెలిపాడు.

గ్రంథాలయంలో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - నందిగామ : జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నందిగామ శాఖా గ్రంథాలయం ఆవరణలో ఆదివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మామిడి, నిమ్మ, దానిమ్మ, ఒక్క చెట్లు నాటారు. శాఖా గ్రంథాలయం ఆవరణలో మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందని రామిరెడ్డి శ్రీధర్ తెలిపారు. మన ఇళ్లలో జరిగే అన్ని ఫంక్షన్లకు వివిధ రకాల గిఫ్ట్‌లకు బదులుగా మొక్కలను ఇచ్చి పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా కావాలని సూచించారు. లైబ్రరియన్ షేక్ మస్తాన్ వలీ, పులిపాటి వెంకటేశ్వరరావు, మారం సత్యనారాయణ నకరికంటి వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
సోమవారం 22 జనవరి 2024

41వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

మచిలీపట్నంలో...

కంకిపాడులో...

అవనిగడ్డలో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అంగన్వాడీలకు జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేదంటే సమ్మె విరమించేది లేదని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని,గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న నిరవదిక సమ్మె ఆదివారానికి 41వ రోజుకు చేరుకుంది. ఈ నిరవదిక సమ్మలో సెక్టార్ అధ్యక్ష, కార్యదర్శులు నాంచారమ్మ, రెజీనా రాణి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యునియన్ నాయకులు కె.లక్ష్మి ,సుజాత, సౌజన్య, విటలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడులో అంగన్‌వాడీలు 41వ రోజు ఆదివారం కూడా సమ్మెకొనసాగించారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం కంకిపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు నళిని కుమారి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు ఎం రేవతి, సెక్టార్ లీడర్ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ,విజయలక్ష్మి, మేరాబి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవ ధిక సమ్మెకు యుటిఎఫ్ సంఘం తరపున సంఘీభావం తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట 41 వ రోజు సమ్మె నిర్వహిస్తున్న శిబిరం వద్దకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ నాయకులు శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారి ఉద్యమానికి సంఘం తరపున రూ 5 విరాళాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం పూర్ణచంద్రరావు, అవనిగడ్డ మండల శాఖ అధ్యక్షులు కే జీవేంద్రరావు, మోపిదేవి మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ స్వామి సింహాద్రి, శ్రీనివాసరావు, వి రాంబ్రహ్మం, కొండవీటి, అశోక్, కె రాజశేఖర్, వేచి వెంకటేశ్వరరావు, టీవీఎస్ పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు. కాగా అంగన్వాడి యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, ఏ నాగమణి ,గాదె సుశీల, కె పాములమ్మ, కాశీ హంస, కే విజయరాణి ,ఎం సుధారాణి పాల్గొన్నారు.

లెనిన్ శత వర్ధంతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలో సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్ధంతి సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి సీనియర్ కామ్రేడ్ నీలం మురళీకష్ణ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ లెనిన్ 1870 సంవత్సరంలో రష్యాలో జన్మించారన్నారు. న్యాయ విద్యను సుమారుగా రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి న్యాయవాద వత్తి చేపట్టి రైతు, కార్మిక వర్గాలకు న్యాయం చేయడానికి కషి చేశారన్నారు. క్యాపిటల్ గ్రంధాన్ని అధ్యయనం చేసి సమసమాజ నిర్మాణం జరగాలంటే కార్మిక వర్గం అధికారంలోకి రావాలని భావించి రష్యాలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారన్నారు. దాని ఫలితంగా దోపిడి వ్యవస్థను కూలదోసి 1917 లో కార్మిక రాజ్యాన్ని స్థాపించారన్నారు. 1924లో లెనిన్ మరణించారని, నేటికి 100 సంవత్సరాలు అయిన సదర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో సెమినార్లు , సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు చంద్రగిరి శివ నాగమల్లేశ్వరరావు, మహిళా సంఘం టౌన్ సెక్రెటరీ రజిని, అరుణ, బండి శ్రీను, యుటిఎఫ్ నాయకులు ఎం శ్రీనివాసరావు ఆలూరి నాగేశ్వరరావు, నున్నఆంజనేయులు, ఎల్ సురేంద్ర, బోయిన కుమారి , కమ్మిలి పావనరావు పాల్గొన్నారు.

25న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఏపి.ఎస్.ఎస్.డి.సి) జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త అధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 25వ తేదీన ఉదయం 9:30 గంటలకు నుండి గుడివాడ లోనీ వి.కె.అర్. వి.ఎన్.బి అండ్ ఎ.జి.కె ఇంజనీరింగ్ కళాశాలలో "మెగా జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన శాఖ అధికారి దేవరపల్లి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావులు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా లో ఎఫ్రానిక్స్, చందు సాఫ్ట్ టెక్నాలజీస్, హెటిరో లాబ్స్, ముత్తూట్ ఫైనాన్స్, జోయాలుక్కస్ జ్యూవెలరీ, సుధీర్ టింబర్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డ్ ప్రిన్స్, వి.ఎన్.ఆర్ జూవెలర్స్, మోహన్ స్పిన్ టెక్స్ లిమిటెడ్, నవత ట్రాన్స్పోర్ట్, మెడ్ ప్లస్ ఫార్మసీ,వరుణ్ మోటార్స్, సంతోష్ ఆటోమోటర్స్ వంటి 13 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవనున్నట్లు వారు తెలిపారు.ఈ జాబ్ మేళా లో 7వ తరగతి నుండి 10వ తరగతి, ఐ.టి.ఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ, బి.టెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనవచ్చున్నారు. ఈ జాబ్ మేళాలో ఆయా కంపెనీల ప్రతినిధులు అభ్యర్థుల అర్హతలను మౌఖిక ఇంటర్వ్యూలను నిర్వహించి ఎంపిక పూర్తి చేస్తారని ఎంపిక అయిన అభ్యర్థులకు నెలకు సుమారు రూ.9,000 నుండి రూ.30,000 ల వరకు వేతనంతో పాటు ఇతర అలవెన్స్ లతో కూడిన ఉద్యోగ అవకాశాలు అందించనున్నట్లు తెలిపారు. అనుభవం ఉన్నవారితో పాటు ఫ్రెషర్స్ కూడా ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావొచ్చని తెలిపారు .ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూ జరిగే ప్రదేశానికి రెజ్యూమ్‌తో పాటు విద్యార్హత జిరాక్స్ కాపీలు, ఫోటోలు, ఆధార్ కార్డు,అనుభవం ఉన్న వారు వాటి సంబంధిత సర్టిఫికేట్లతో హాజరు కావాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ముందుగా skilluniverse.apssdc.in లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అయితే రిజిస్ట్రేషన్ చేసుకోనివారు నేరుగా వేదిక వద్దకు వచ్చి జాబ్ మేళాలో పాల్గొనవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు కొరకు 7981938644, 9848819682 నంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

రేషన్ డీలర్లకు నెలకు రూ.18,500 ఇవ్వాలి

మాట్లాడుతున్న రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖాసిం

ప్రజాశక్తి-గన్నవరం : పెరిగిన నిత్యావసర ధరలను పరిగణలోకి తీసుకొని కనీస వేతన చట్టంను అనుసరించి రాష్ట్రంలోని అర్బన్ ఏరియా లోని రేషన్ డీలర్లకు నెలసరి ఆదాయం రూ.25,000, రూరల్ ఏరియా 18,500 ఆదాయం కల్పించాలని రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖాసిం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గన్నవరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 శాసన సభ సాధారణ ఎన్నికలు జరుగుచున్న నేపథ్యంలో అన్ని రాజకీయపార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టో రూపొందిస్తున్నాయని తెలిపారు. ఆ మేనిఫెస్టోలో రాష్ట్ర రేషన్ డీలర్స్ కు సముచిత ప్రయోజనం కలిగించే విధంగా అవకాశం కల్పించాలని, అందుకు ముందుగానే ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం కేరళ రాష్ట్ర ప్రభుత్వం తో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్స్ కు ఇస్తున్న కమీషన్ తో పాటు గౌరవ వేతనం, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా రేషన్ డీలర్స్ కు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆహార భద్రత చట్టం అమసరించి ప్రజాపంపిణి వ్యవస్థలోని బియ్యం, నిత్యావసరాలు రేషన్ డీలర్స్ ద్వారా మాత్రమే పంపిణీ జరిపించాలన్నారు. ఈ సమస్యలపై చర్చించడానికి ఈనెల 24న బుధవారం ఉదయం 10:30 లకు సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర సమాఖ్య ప్రెసిడెంట్ శ్రీదేవి లేరా మాధవరావు అధ్యక్షతన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగునని తెలిపారు. ఈ సమావేశం లో సంఘ నాయకులు కే. అప్పారావు, ఎస్కే బాజీ,నర్రా సాయికష్ణ పాల్గొన్నారు.

నేడు 'స్పందన' కార్యక్రమం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

శివరామబ్రహ్మం మృతి తీరని లోటు : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు తాతినేని శివరామ బ్రహ్మం మరణం పార్టీకి తీరనిలోటని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ వర్ల కుమార్ రాజా అన్నారు. ఆదివారం పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో రాంబ్రహ్మం పార్థీవ దేహనికి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరామ బ్రహ్మం కపిలేశ్వరపురం గ్రామంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారని, గ్రామ అభివద్ధిలో పాల్పడ్డారని ఆయన అన్నారు. కపిలేశ్వరం పంచాయతీ నిర్మాణం, కళ్యాణ మండపం నిర్మాణం ఆయన చేపట్టినవే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బోడె ప్రసాద్, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ, వడ్డే శోభనాదేశ్వరావు, గురుమూర్తి, పరుచూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కన్నీటి పర్యంతమవుతున్న వర్ల కుమార్ రాజా

'చెత్త' సమస్యకు పరిష్కారమెప్పుడో...

• గన్నవరంలో రోడ్డుపై చెత్తకుప్పలతో ఇబ్బందులు

రోడ్డుపై చెత్త కుప్పలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరానికి ఏమైంది.. ఎటు చూసినా చెత్త కుప్పలు.. వాటి నుంచి వస్తున్న దుర్వాసన.. రోడ్ల వెంట చెత్తను తగలబెట్టడంతో ఎగసి పడుతున్న మంటలు.. పొగతో ఇబ్బంది పడుతున్న జనాలు..చెత్త డంపింగ్ సమస్యకు పరిష్కారం చూపని అధికారులు.. ఇదీ నెల రోజులుగా పంచాయతీలో నెలకొన్న దుస్థితి. ఈ సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై ఉందని ప్రతి ఒక్కరు అంటున్నారు. మొన్నటి వరకు గన్నవరం- అగిరపల్లి రోడ్డుపై వెళ్తున్న వారు వాంతులకు గురయ్యారు. చెత్తగా కుప్పల నుంచి వచ్చిన దుర్వాసన అందుకు కారణం. ఎట్టకేలకు చెత్తను ఎనిమిది లక్ష రూపాయల కాంట్రాక్ట్‌తో కొంతమేర తరలించి చేతులు దులుపుకున్నారు. ఆ తర్వాత నుంచి పట్టణంలో చెత్తను ఎక్కడ పోయాలో తెలియక సతమతమవుతున్నారు. పేటల్లో చెత్తను వారానికి ఒకసారి తీసుకు వెళుతున్నారు. ఆగిరపల్లి రోడ్డుపై చెత్త వేస్తే స్థానికంగా ఉన్న రైతులు అడ్డం తిరుగుతున్నారు. దీంతో గన్నవరంలో ఎటు చూసినా చెత్తా, చెదారమే కనిపిస్తోంది. రైతుబజార్లో చెత్త కుప్పలు పేరుకు పోయాయి. కోట్ల రూపాయలు ఖర్చులు పెడుతున్న పంచాయితీ ఈ చెత్త సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదనే వాదనుంది. ఇక మురుగు కాల్వల్లో నీరు పారడం లేదు. దుర్గంధం వెదజల్లడంతో పాటుదోమలు ఉదతి చెందడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. పిల్లలు అంటు రోగాల భారిన పడుతున్నారు. పారిశుద్యం అధ్వానంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మురుగుతో నానా అగచాట్లు పడుతున్నారు. శ్రీనగర్ కాలనీ, గౌడపేట, కొత్తపేట, ముస్లింపేట, చింతలపేట ఏరియాల్లోని డ్రైనేజీలు చె త్తతో నిండిపోయాయి. మురుగు నీరంతా రోడ్డుపైకి వస్తుందని జనాలు చెబుతున్నారు. ఇళ్లలో వాడిన నీరంతా కాల్వలోకి వచ్చి పారకుండా నిలిచిపోతుంది. రోజుల తరబడి నిల్వ ఉండటంతో నీరంతా రం గుమాని దుర్వాసన వస్తుందని, పందులు స్వైర విహారం చేస్తున్నా యని చెప్పారు. ఆగిరపల్లి రోడ్డులో ఎక్కడపడితే అక్కడ చెత్త పారేస్తున్నారు. ఇళ్లలోని చెత్తను వారానికి కోసారి పోగేస్తున్నారు. డంపింగ్ యార్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఏదేమైనా పట్టణంలో అభివద్ధి పనులు జరగడం లేదు. పారిశుద్ధమైనా పటిష్టం చేయడం లేదని జనాలు విమర్శిస్తున్నారు. 24వేల జనాభా ఉన్న పట్టణంలో పారిశుద్ధంపై తగిన శ్రద్ద పెట్టకపోవడం పట్ల అందరూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. చెత్త రిక్షాలు రిపేర్లకు గురవడంతో వాటిని తొక్కడానికి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి డంపింగ్ యార్డ్ కు స్థలం కేటాయింపు చేసేలా చర్యలు తీసుకోవాలని పట్టణంలోని ప్రజలు కోరుతున్నారు.

జన సందోహంతో కిటకిటలాడుతున్న స్మృతివనం

ప్రజాశక్తి-విజయవాడ

రెండు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహాత్మా గాంధీ రోడ్డులో ఆవిష్కరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్ప ప్రాంగణం ఆదివారం సందర్శకులతో క్రిక్కిరిసిపోయింది. నగరంతో పాటు జిల్లాలోని పరిసర ప్రాంతాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున మహా శిల్పాన్ని సందర్శించేందుకు తరలి వస్తున్నారు. మహాశిల్పంతో పాటు ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన వివిధ ఏర్పాట్లు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. సందర్శకుల తాకిడి తాకిడి పెరగడంతో జిల్లా యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు సందర్శకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. నిరంతరం ఒక మంచి ఆహ్లాద వాతావరణం ఉండేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, లేజర్ షో వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాంగణంలో ప్రభుత్వం ఆకర్షణీయంగా తయారు చేసింది. అంబేద్కర్ గురించి, దేశానికి ఆయన అందించిన సేవల గురించి తెలిపే అంశాలతోపాటు ఒక విజ్ఞాన కేంద్రంగా ప్రజలకు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం చేసిన ప్రయత్నం సఫలీకతం అయిందని సందర్శకులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఈ మహా శిల్పం వల్ల నగరం ఒక గొప్ప పర్యాటక కేంద్రంగా మారనుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఆదివారం ఆటవిడుపుగా వినోదం, విహారం కోసం నగరంలోని ప్రజలు వివిధ రూపాల్లో ఆహ్లాదం పొందుతుంటారు. కానీ ఇకముందు ఈ మహా శిల్ప ప్రాంగణమే ఒక పెద్ద వినోద, విజ్ఞాన, ఆహ్లాద, పర్యాటక కేంద్రంగా మారుతుంద నడంలో అతిశయోక్తి లేదు. ప్రాంగణంలో రద్దీ పెరగడంతో టికెట్లు అమ్మకాలను ఏడు గంటలకే నిలిపివేసినట్లు మహాశిల్ప ప్రాంగణ నిర్వహణ అధికారులు తెలిపారు. ఒక గొప్ప పర్యాటక కేంద్రం అందుబాటులోకి రావడం నగరవాసులకు ఒక కొత్త వినోద కేంద్రం లభించినట్లయింది.

త్వరలో జనసేనలో చేరతా : బాలశౌరి

ప్రజాశక్తి-మోపిదేవి: పవన్‌కళ్యాణ్ ఆలోచన విధానాలు జనసేన సిద్ధాంతాలు నచ్చి తాను త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్నట్లు మచిలీపట్నం ఎంపి బాలశౌరి ఆదివారం మోపిదేవిలో ప్రకటించారు.

మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులు పొందిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌తో జరిపిన చర్చల అనంతరం పోలవరం ప్రాజెక్టు ఆవశ్యకతను గుర్తించినట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావడం ద్వారా ఉభయగోదావరి కృష్ణాడెల్టా ప్రాంతాలకు పుష్కలంగా సాగునీరు అందించడమే కాకుండా రైతులకు రెండు పంటలు పండించుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఇటీవల సాగునీటి కోసం రైతులు పడ్డ కష్టాలను నేరుగా చూడటం జరిగిందన్నారు. మచిలీపట్నం అవనిగడ్డ తనకు రెండు కళ్లతో సమానమని పేర్కొన్నారు. వచ్చే జనసేన తెలుగుదేశం ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ కేంద్రంతో సత్సంబంధాలు నెలకొల్పుకొని పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయడమే మా ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు మోపిదేవిలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. మోపిదేవి దేవాలయంలో పూజలు అనంతరం ఆలయ సంయుక్త కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు ఎంపి కుటుంబ సభ్యులకు స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు.

మొదటిపేజీ తరువాయి

మామిడి రైతుకు కష్టకాలం

చిన్న రసాలు, పెద్ద రసాలు, కలెక్టరు వంటి రకాలు పండిస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో కలిపి దాదాపు 55 వేల ఎకరాల్లో మామిడి పంట సాగు చేస్తున్నారు. వీటిల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా 30వేల ఎకరాల్లో పూత రాలి పోయింది. మరో 25వేల ఎకరాల్లో పూత ఆలస్యమైంది. సాధారణంగా పగలు ఉష్ణోగ్రలు వేడిగాను, రాత్రి సమయాల్లో చల్లగా ఉండే వాతావరణ పరిస్థితుల్లో పూత పూయడం త్వరగా ఉంటుంది. గతేడాది అకాల వర్షాలు, వాతావరణం సహకరించక పోవడంతో భారీగానే పంట నష్టం వాటిల్లింది. దిగుబడులు బాగా తగ్గి పోయాయి. సాధారణంగా ఎకరానికి 10 నుంచి 15 టన్నుల వరకు దిగుబడి ఉంటుంది. కానీ పోయిన సంవత్సరం అక్కడక్కడ 5 టన్నుల వరకు వచ్చినా సగటున 3 టన్నులకు పడిపోయింది. మరో వైపు రేట్లు కూడా పడిపోయాయి. సాధారణంగా టన్ను రూ. 35వేల నుంచి రూ. 45వేల వరకు పలికే మామిడి గతేడాది రూ. 10వేలకు పడిపోయింది. దీంతో రైతులు పెద్ద ఎత్తున నష్ట పోయారు. మంగు తెలుగు, దోమ కాటు వంటి తెగుళ్లతో మామిడి పంట దెబ్బతినింది. కాయలపై నల్లమచ్చలు రావడమే కాకుండా కాయలోపల పురుగు వచ్చి చేరిపోయింది. దోమ కాటు వల్ల కాయలపై మచ్చలు ఏర్పడ్డాయి. కాయ తొడిమ భాగంలో మంగు తెగులు కాయంతా వ్యాపించింది. దీంతో కాయలు బాగా రాలిపోయాయి. ఇదే విధంగా ఈ సంవత్సరం కూడా తెగుళ్ల సంభవిస్తాయోమనని రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయి.

అడ్డగోలుగా డిప్యూటేషన్లు !

విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఫలితాలపై ప్రభావం చూపుతుందని వాపోతున్నారు. రిటైర్ మెంట్‌కు దగ్గరలో ఉన్న కూచిపూడికి చెందిన మరో పోస్ట్ మెట్రిక్ వార్డెన్‌కు మొవ్వ ప్రీ మెట్రిక్ హాస్టల్ బాధ్యతలు అప్పగించారు.

బదిలీలలు

జిల్లా పరిషత్ ఉద్యోగుల బదిలీల్లో జరిగిన అక్రమాలపై ఓ అధికారి కోర్టును ఆశ్రయించారు. అక్రమ బదిలీకి కారణమైన సంబంధిత అధికారికి ఇటీవల కోర్టు అక్షింతలు వేసింది. అధికార పార్టీకి చెందిన ఇద్దరు నేతల ఒత్తిళ్లతో తాజాగా బిసి సంక్షేమ శాఖలో అక్రమ బదిలీలు జరిగాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఇది మరవకముందే బిసి సంక్షేమశాఖలో అక్రమ బదిలీలకు తెరలేపడం ఆందోళన కలిగిస్తోంది. పోస్టింగ్ వచ్చినప్పటి నుంచి ఏకదాటిగా 12 సంవత్సరాలు ఒకే ప్రాంతంలో పనిచేసిన వార్డెన్‌కు తిరిగి అదే ప్రాంతానికి చెందిన వసతి గృహంలో డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. దీనిపై సామాజిక కార్యకర్తలు జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు చేశారు. తాజాగా సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బదిలీలు చేయకూడదనే ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను పట్టించుకోకుండానే డిప్యూటేషన్‌పై బదిలీలు చేపట్టారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ అక్రమ డిప్యూటేషన్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-విజయవాడ: అంగన్‌వాడీ వర్కర్ల సమస్యను పరిష్కరించాలని ఎపి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కె ఎస్ జవహర్‌రెడ్డిని ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి సాంబిరెడ్డి, యంవి ఆంజనేయులు కోరారు. ఈ మేరకు వారు ఈమెయిల్ ద్వారా ఆదివారం లెటర్ పంపించారు. ఈ లెటర్ వివరాల ప్రకారం...అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను యూనియన్ల నేతలతో చర్చించి, సత్వరమే పరిష్కరించాలని కోరారు. గత ఐదు రోజుల నుంచి నిరవధిక దీక్షలు, అలాగే ఎనిమిది రోజుల పాటు 24 గంటల దీక్షలు, ఆదివారం నాటికి 41 రోజుల నుంచి అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందేనన్నారు. విజయవాడ ధర్నా చౌక్‌లో దీక్షలు చేస్తున్న 15 మందిలో అత్యధిక మంది ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వ పరంగా చొరవ తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. అంగన్‌వాడీలు కోరినంత ప్రభుత్వం ఇవ్వలేకపోతే కనీసంగా రోజుకు రూ. 600 తగ్గకుండా, నెలకు రూ. 18000లకు తగ్గకుండా ఏదో ఒక మొత్తాన్ని ఆలోచించి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా మీ చొరవ సమస్య పరిష్కారానికి దోహదపడుతుందని అన్నారు. లక్షకు పైగా ఉన్న అంగన్‌వాడీల వర్కర్లకు మేలు చేస్తుందని ఆశిస్తున్నామన్నారు. పూర్తి స్థాయిలో పని చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు మాత్రమే "వేతనాలు పెంచము" అనటం అన్యాయమన్నారు. ధరలకనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులకు , పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు డిఎ పెంచుతున్నారన్నారు. వారికి వేతన నిర్ణయానికి పిఆర్‌సి వేస్తున్నారు. పిఆర్‌సి సిఫారసులు చేయడం ఆలస్యం అయితే మధ్యంతర భృతి (ఇంటెరిమ్ రిలీఫ్) ఇస్తున్నారన్నారు. కానీ పూర్తి స్థాయిలో పని చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు మాత్రమే వేతనాలు పెంచబోమని ప్రభుత్వం అనటం సోచనీయమన్నారు. ఇప్పటికియినా వెంటనే అంగన్‌వాడీల కోర్కెల పరిష్కారం చేయాలని కోరారు.

నేడు కలెక్టరేట్లో స్పందన

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 00 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.45 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను గ్రామ,వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించవచ్చునని కలెక్టర్ ఢిల్లీ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

26న ట్రాక్టర్, బైక్ ర్యాలీలను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న ఉయ్యూరులో జరిగే ట్రాక్టర్, బైక్ ర్యాలీలను జయప్రదం చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మచిలీపట్నం జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తిరిగి రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని మోసం చేస్తుందని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధిస్తుందని అన్నారు. ప్రజా సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతు రుణాల మాఫీ ఉపశమన చట్టం అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ యోజన పథకాన్ని కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.పవన్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో ఇప్పటికే నిధులు తగ్గించి రకరకాల షరతులతో ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని, దీనిని వ్యవసాయ కార్మికులందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఎఐటియుసి నాయకులు లింగం ఫిలిప్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను, పోరాడి సాధించుకున్న చట్టాలను మార్పు చేసి ఎలాంటి హక్కులు లేకుండా చేయాలని చూస్తున్నాయని, ఈ విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, పౌర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొడాలి శర్మ, ఎస్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి ఎన్ఎస్ నారాయణ, ఎల్‌పిస్ డివిజన్ సహాయ కార్యదర్శి టి.చంద్రపాల్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వాక రామచంద్రరావు, సీలం నారాయణరావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు, ఈడే రామారావు, బి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే అంగన్‌వాడీలపై కఠిన చర్యలు: సిపి

ప్రజాశక్తి-విజయవాడ: నిబంధనలు అతిక్రమించిన అంగన్‌వాడీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ వారు ఛలో విజయవాడ ఆందోళనలకు ఎటువంటి అనుమతి లేదన్నారు. విజయవాడ నగరంలో సెక్షన్ 144 సిఆర్‌పిసి , పోలీసు యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎస్మా ఎస్సెన్షియల్ సర్వీసెస్ మెయిన్టెనెన్స్ యాక్ట్ అమలులో భాగంగా ఎపి జిఒ ఆర్‌టిజనవరి 2 ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర అంగన్‌వాడీ సిబ్బందిచే తలపెట్టిన సమ్మె, ఆందోళనలను ఆరు నెలల పాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం సెక్షన్ 143, 427, 452, 283, 341, 506, 120 (బి), ఆర్/డబ్ల్యు 149 కింద , పిడిపిపి చట్టం సెక్షన్ 3 కింద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి.పి కాంతిరాణాటాటా తెలిపారు. నగరంలో 1500 మంది పోలీసు సిబ్బంది, సిసికెమెరాలు, డ్రోన్ కెమెరాలు, వీడియో గ్రఫీ ద్వారా పటిష్టమైన నిఘా పెట్టి, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఎపి చేనేత కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గుంటూరు జిల్లా మంగళగిరిల పట్టణంలోని మార్కండేయ కళ్యాణ మండపంలో రెండ్రోజులపాటు జరిగిన రాష్ట్ర మహాసభ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బుగిడే మాధవస్వామి, ప్రధాన కార్యదర్శిగా పిల్లలమర్రి నాగేశ్వరరావు, కోశాధికారిగా బత్తూరి మోహనరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కడుపు కన్నయ్య, నీలూరి లక్ష్మయ్య, బి.వెంకటనారాయణ, జొన్నాదుల భారతి, సహాయ కార్యదర్శులుగా పామిశెట్టి గోవిందు, గొట్టిముక్కల బాలాజీ, పి.హరి, వై.పితాంబరధరరావు ఎన్నికయ్యారు. మరోక 35 మందితో నూతన కౌన్సిల్ ఏర్పడినట్లు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జె.చలపతి తెలిపారు.

గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులు

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-చల్లపల్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన మద్యం దుకాణాలు దళారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. మద్యం షాపులో పనిచేసే అధికారులే ఇష్టానుసారంగా గ్రామాలకు మద్యం తరలించడంతో ఉద్యోగస్తులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ మద్యం వ్యాపారం, గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్న పట్టించుకునే అధికారులు లేకపోవడం అక్రమ మద్యం వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో చిల్లర దుకాణాలలలో బడ్డీ కొట్లలో విరివిగా మద్యం లభించటంతో యువత మద్యానికి బానిసల వుతున్నారు. బెల్టు షాపుల నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేసే సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాన్ని తూట్లు పొడుస్తున్నారు. బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా చేసి జేబులు నింపుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో మద్యం విచ్చలవిడిగా అందుబాటులో దొరకడంతో వ్యసనానికి బానిసలు అయిన వ్యవసాయ కూలీలు రెక్కల ముక్కలు చేసుకుని పగలంతా కష్టపడి పనిచేస్తున్న ధనాన్ని మద్యానికి ఖర్చు పెడుతున్నారని పోస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ప్రభుత్వం అధికారికంగా మూడు దుకాణాలు ఏర్పాటు చేయగా మండలంలోని అన్ని గ్రామాలలో పోటీలు పడిఅక్రమ మద్యం వ్యాపారులు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు .అక్రమ మద్యం బెల్టు షాపులను నిరోధించాల్సిన ఎక్సైజ్ శాఖ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ (ఎస్సీబీ) శాఖ అధికారులు నెలవారి బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి మామూళ్లు వసూలు చేసుకుంటూ వారికి కనిపించనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు అంటున్నారు.

అధికార పార్టీ నాయకుల కనుసన్నల లోనే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు అంటూ గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున ఆరోపణలు గుప్పిస్తున్నారు. గ్రామస్థాయిలో మద్యం లభ్యం కావడంతో కూలీ పని చేసిన మూడు నాలుగు వందల రూపాయలు మద్యం తాగటానికి ఖర్చు పెట్టగా కుటుంబ పోషణ భారమవుతుందంటు మహిళలు పెద్ద ఎత్తున గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ఎస్ఇబి శాఖ అధికారులకు మండలంలో నడుస్తున్న బెల్టు షాపులు వ్యవహారాన్ని అనేక పర్యాయాలు సోషల్ మీడియా ద్వారా తెలియజేయగా వారు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం షాపులలో పనిచేసే ఉద్యోగస్తులు, మద్యం ఏటీఎం మాదిరిగా సరఫరా చేస్తూ గ్రామాలలో విచ్చలవిడిగా లభ్యమ వుతున్న కనీసం అధికారులకు కనిపించకపోవడం శోచనీయం. మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న మద్యం బెల్ట్ షాపుల నిర్వహణపై ఇప్పటికైనా అధికారులు శ్రద్ధచూపి నియంత్రిం చాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జంక్షన్‌కు చేరిన కార్మిక చైతన్య బస్సు యాత్ర

రఘురామరాజుకు ఘన స్వాగతం పలుకుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా కార్యాచరణ చేపట్టేందుకే కార్మిక చైతన్య బస్సు యాత్ర అని రాష్ట్ర టిఎన్‌టియుసి అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామరాజు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్మిక చైతన్య బస్సు యాత్ర ఆదివారం ఉదయం బాపులపాడు మండలం హనుమాన్‌జంక్షన్ కు చేరుకుంది. టిడిపి మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు ఆద్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ వర్గాల కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకుని టీడీపీ కార్మిక బస్సు చైతన్య యాత్రను తలపెట్టిందన్నారు. జగన్ రెడ్డి పాలన లో కార్మికులంతా రోడ్డున పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, బాపులపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, కార్యదర్శి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు పొట్లూరు సత్య ఫణీంద్ర కుమార్, యువజన నాయకులు, నితీష్ కుమార్, సంగ్రామ్, హరికష్ణ, రంగన్నగూడెం ఎంపీటీసీ సభ్యులు పుసులూరి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

అంబేద్కర్‌తో పోల్చడం దుర్మార్గం : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : దళిత ద్రోహి జగన్‌మోహనరెడ్డిను ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌తో పోల్చడం దుర్మార్గమని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, జనసేన జిల్లా నాయకులు కోదమాల గంగాధరరావులతో కలసి రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 382 మంది దళితులను హత్య చేసి, 9వేల మందిపై దాడులు చేసిన జగన్‌మోహనరెడ్డిను అంబేద్కర్‌తో సమానం అన్ని చెప్పాడం దుర్మార్గమన్నారు. 19వ తేదిన అంబేద్కర్ విగ్రహం ప్రారంభించిన రోజున ఉన్న లైటింగ్, 20వ తేదిన లేకపోవడం చూస్తుంటే అంబేద్కర్ అంటే ఎంత గౌరం ఉందో అర్థమౌతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు గడ్డం ప్రకాష్‌దాసు, అకునూరి కనకబరం, గజనీ, దారా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఎస్సీ నాయకులు

బాలశౌరికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వదిలి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో కలిసి అనంతరం ఆ పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్న బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆదివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వస్తున్న సందర్భంగా ఆయనకు పులిగడ్డ టోల్గేట్ వద్ద జనసేన టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ నలుమూలల నుండి ఇరు పార్టీల కార్యకర్తలు మహిళ కార్యకర్తలు కూడా తరలివచ్చి ఆయన జనసేన పార్టీలో చేరడాన్ని స్వాగతించడం తోపాటు బాలశివుడికి బ్రహ్మరథం పట్టారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్‌నాథ్, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, నియోజకవర్గ నాయకులు చిలకలపూడి పాపారావు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు పూసడ పురత్న గోపాల్, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు విమల్ కష్ణలతోపాటు మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం చెందిన అనేకమంది ఆయన అభిమానులు కార్యకర్తలు స్వాగతం పలికి అక్కడనుండి ర్యాలీగా ఆయనను మోపిదేవికి తీసుకువెళ్లారు.

బాలశౌరికి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

టిడిపి, జనసేన నాయకుల సమావేశం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలో ఆదివారం జనసేన ఇన్చార్జి బండి రామకష్ణ ఆధ్వర్యంలో జనసేన, టిడిపి నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు ప్రస్తావించారు ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ నిర్వీరమైపోయిందని డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, స్మశాన వాటిక, స్కూల్స్ ,రోడ్లను అభివద్ధి పరచాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన టిడిపి ఐకమత్యంగా కలిసి ఎన్నికల కురుక్షేత్రంలో పాల్గొంటాయని పొత్తు ధర్మాన్ని పాటిస్తూ అపోహలకు తావు లేకుండా కలిసిమెలిసి పని చేస్తామని తెలిపారు.జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో సమసి పోతాయని ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక దష్టి సారించి అభివద్ధి పరుస్తామని తెలిపారు. పోతేపల్లి టిడిపి నాయకులు శ్రీపతి చంద్రం, కాటం మధుసూదన రావు, కాగిత సుబ్రహ్మణ్యం, పామర్తి నాగేశ్వరావు, చలమలశెట్టి శ్రీరంగం, కమ్మిలి మధుసూదన్ రావు,గడ్డంరాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఆంజనేయులు

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే వంశీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని గూడవల్లి రత్న సుధాకర్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన షేక్ మీరావల్లి ఇటీవల మృతిచెందగా ఆదివారం సచివాలయ కన్వీనర్ మోర్ల ఆంజనేయులుతో కలిసి బాధిత కుటుంబాని పరామర్శించి ఎమ్మెల్యే వంశీ సమకూర్చిన 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసపూరిత మాటలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్

ప్రజాశక్తి-కంకిపాడు : మళ్లీ మోసపూరిత మాటలతో వై ఎస్ షర్మిలతో ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. ఆదివారం ఆయన కంకిపాడులో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పదేళ్ల క్రితం పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజించి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయటాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. నేడు స్పెషల్ స్టేటస్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి, వైఎస్ షర్మిల కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ప్రేమ వుంటే రాష్ట్ర విభజన చేసినప్పుడే ప్రత్యేక హోదా బిల్లు పార్లమెంట్ లో పెట్టే వారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర అభివద్ధికి ఎంతో కష్టపడిన తెలుగు దేశం పార్టీని విమర్శించే అర్హత వైఎస్ షర్మిలకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. ఆంధ్రలో అరశాతం ఓట్లు లేని కాంగ్రెస్‌కి మభ్యపెట్టే మాటలు చెప్పినా వినే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.

సాయిబాబా మందిరానికి అరుదైన గౌరవం

- ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసాపత్రం

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : ఆంధ్రా షిర్డీగా పేరుగాంచిన ముత్యాలంపాడు షిరిడి సాయిబాబా మందిరం అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. గత ఏడాది నిర్వహించిన కోటి రుద్రాక్షల అభిషేక మహో త్సవం సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదు చేసుకుంది. పంజాబ్ రాష్ట్రంలోని అమత్సర్ నగరంలో ఇటీవల జరిగిన ఈవెంట్‌లో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహ కులు బాలీవుడ్ ప్రముఖుల సమక్షంలో ముత్యాలంపాడు షిరిడి సాయిబాబా మందిరం గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతమ్ రెడ్డికి ఆత్మీయ సత్కారాన్ని అందజేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆ కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ ఆదివారం మందిర ప్రాంగణంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో గౌతమ్‌రెడ్డి తన అనుభవాలను మీడియాకు వెల్లడించారు. ముత్యాలంపాడు షిరిడి సాయిబాబా మందిరం ఆవిర్భావం నాటి నుండి భక్తులలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడంతోపాటు సమాజ సేవకు నిరంతరం కషి చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే నిత్యానదానం, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, పబ్లిక్ పరీక్షల ఫీజులు చెల్లింపు, వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా బాబా వారికి నారీకేళ అభిషేకం, తండోభిషేకం వంటివి ఘనంగా నిర్వహించడం జరిగిందని ఇదే క్రమంలో నేపాల్ నుండి తీసుకువచ్చిన స్వచ్ఛమైన కోటి రుద్రాక్షలతో సాయిబాబా వారికి నిర్వహించిన కోటి రుద్రాభిషేకం మహెూత్సవం కార్యక్రమం విశ్వవ్యాప్తం అయిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆది నుండి పర్యవేక్షించిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ఇటీవల అమత్‌సర్‌లో జరిగిన కార్యక్రమంలో మెమొంటోని ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో బాబా మందిరం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు మరింతగా ఇనుమడింజేస్తామన్నారు.

శాతవాహనలో క్రికెట్ టర్ఫ్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని శాతవాహన డిగ్రీ కళాశాలలో క్రికెట్ టర్ఫ్ కోర్టును శాతవాహన కళాశాల కరస్పాండెంట్ అండ్ జాయింట్ సెక్రటరీ నిడుమోలు రమా సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే విశ్వనాథ్ ఆధ్వర్యంలో కళాశాలలో క్రికెట్ టర్ఫ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యా రంగంతో పాటు క్రీడారంగంలో కూడా యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. యువత కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా రోజులో కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. క్రికెట్ టర్ఫ్ అధినేత కె.విశ్వనాథ్ మాట్లాడుతూ పిల్లలలో క్రికెట్ ఆట పట్ల అవగాహన కల్పిస్తూ ఈ క్రికెట్ టర్ఫ్ ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి రెండు గంటల వరకు ఈ క్రికెట్ టర్ఫ్ అందుబాటులో ఉంటాయని అందరూ సద్వినియోగం

చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ తండ్రి వెంకటేశ్వరరావు, నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

అధ్యాపకులు, గ్రంథపాలకుల మధ్య సహకారం అవసరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వేగవంతంగా సమాచారం లభించడం కోసం ప్రస్తుత విద్యావ్యవస్థ వెబ్ ఆధారిత అవకాశాల వైపు చూస్తోందని ఇందుకు అధ్యాపకులు గ్రంథపాలకులు పరస్పర సహకారంతో విద్యార్థుల ప్రగతికి శక్తిగా మారాలని మద్రాస్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ శాస్త్ర విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి రమేష్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సర్వోత్తమ భవనంలో జరిగిన 'విద్యా అధ్యయన వ్యవస్థలో గ్రంథపాలకుల పాత్ర' అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో అధ్యయన విద్యావ్యవస్థలో అధ్యాపక గ్రంథ పాలకుల సహకారం ఏమిటి? ఎందుకు? ఎలా? అనే అంశంపై ప్రసంగించారు. ఆధునిక సమాచార సాంకేతిక విజ్ఞానం గ్రంథపాలకులకు కొత్త సవాళ్లు విసురుతోందన్నారు. ద్రవిడియన్ విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎం.దొరస్వామి 'శిక్షణ-బోధనలలో సార్వత్రిక విద్యా వనరుల అనుసంధానం' అనే అంశంపై ప్రసంగిస్తూ వివిధ మాధ్యమాలలో, ప్రత్యేక ఫార్మేట్ లలో విద్య నేర్చు కోవడం - బోధించడం ద్వారా సమాజంలోని పౌరులందరినీ సార్వత్రిక విద్యా వనరుల ద్వారా విజ్ఞానవంతులను ఎలా చేయవచ్చో వివరించారు. ప్రారంభ



మాట్లాడుతున్న బి.రమేష్‌బాబు

సమావేశానికి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ఉపాధ్యక్షులు వి.కేశవరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ ఈ-లెర్నింగ్ విభాగాధిపతి, అసోసియేట్ డీన్ డాక్టర్ కోనేరు ఇందిర ప్రారంభోపన్యాసం చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి డాక్టర్ రావి శారద ఈ వర్క్ షాప్ ఉద్దేశాలు వివరించారు. అనంతరం వర్క్ షాప్ కు హాజరైన ప్రతినిధులకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. రాష్ట్రంలోని 11 జిల్లాలతో పాటు తెలంగాణ నుండి 80 మందివరకు అనేక విద్యాసంస్థలలో పనిచేసే లైబ్రేరియన్లు ఇందులో పాల్గొన్నారు.

26న బహుముఖ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : వడ్లమూడి బ్రదర్స్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఈనెల 26న 'మేధ - 2024' పేరుతో బహుముఖ పోటీలను నిర్వహించనున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ వడ్లమూడి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు నుండి పదో తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. విద్యా, వైద్య రంగాల్లో సేవలందిస్తున్న తమ ట్రస్టు ఆధ్వర్యంలో గొల్లపూడిలోని ఎస్‌పిఎస్‌ఆర్‌సి ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో ఈనెల 26వ తేదీన జరుగుతాయని తెలిపారు. క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.10 వేలు, ద్వితీయ స్థానం సాధించిన టీమ్‌కు రూ.5వేలు, వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతిగా రూ.3వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2వేలు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. తృతీయ స్థానం సాధించినీ వారికి మెమోంటో, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా స్కూల్ ఐడి కార్డు లేదా, పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి విద్యార్థుల జాబితాతో కూడిన లేఖ తీసుకురావాలన్నారు. ఈనెల 25వ తేదీ సాయంత్రం లోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు 26వ తేదీ ఉదయం 10 గంటలకు పోటీలు జరిగే ఎస్పీఎస్‌ఆర్‌సి పాఠశాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. వీటికి సంబంధించిన ఇతర వివరాలకు 9490 336 550 ఫోన్ నెంబరుకు లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

లెనిన్ శత వర్ధంతి

తిరువూరు : ప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత లెనిన్ శత వర్ధంతిని తిరువూరు సుంకర వీరభద్రరావు భవన్‌లో సిపిఐ నాయకులు ఆదివారం నిర్వహించారు. సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య లెనిన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చిలు కూరి వెంకటేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ కార్య దర్శి నాగుల్ మీరా, తిరువూరు పట్టణ కార్యదర్శి మాల పాటి ఉదయ్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కార్పెంటర్ మీరా తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నాయకులు ఏసోబు హౌస్ అరెస్టు

ప్రజాశక్తి - నందిగామ : అంగన్వాడీ చలో అమరావతికి ధర్నాకు వెళ్తున్న సిఐటియు చందర్లపాడు మండల నాయకులు వేల్పుల ఏసోబుకు అనుమతి లేదంటూ ఆదివారం రాత్రి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో ఏసోబు గహంలో ఆయనను హౌస్ అరెస్టు చేశారు.

వేల్పుల ఏసోబుకు పోలీసులు నోటీసు ఇస్తున్న పోలీసు

నిబంధనలకు విరుద్ధంగా రాజశేఖరరెడ్డి విగ్రహం

ప్రజాశక్తి - నందిగామ : కొండూరు గ్రామంలో అధికార పార్టీ నాయకులు అనుమతులు లేకుండా రాజశేఖర్ రెడ్డి విగ్రహం రాజీవ్ గాంధీ ఎన్టీ రామారావు విగ్రహాలకి మధ్యలో ఉన్న అతికొద్ది వివాదస్పద స్థలంలో నిర్మిస్తూ రాజకీయ కవ్వింపులకు పాల్పడుతుంటే అధికారులు సహకరిస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు (బుజ్జి) ఆరోపించారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు అధికారులు భయపడుతున్నారా? అని ప్రశ్నించారు. అనుమతులకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న విగ్రహనిర్మాణాన్ని నిలువరించకుండా వారికి సహకరిస్తున్న నందిగామ మండల పరిషత్ పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గెలిచిన జట్టు

ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడదాం - ఆంధ్రలో భాగంగా జరుగుతున్న వివిధ రకాల క్రీడలలో మండల స్థాయిలో జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో నాగులూరు జట్టుపై రెడ్డిగూడెం సచివాలయం - 1 జట్టు విజయం సాధించింది. గెలుపొందిన జట్టు కెప్టెన్ చింతిరాల కిషోర్, వైస్ కెప్టెన్ వెంపటి వెంకటేశ్వరరావును జట్టు సభ్యులను అధికారులు అభినందించారు.

ప్రజాశక్తి - వత్సవాయి : మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి పోలంపల్లి డబ్బాగుపల్లి గ్రామాల ఆధ్వర్యంలో జరిగిన టోర్నమెంట్లో డివైఎఫ్ఐ టీం పోలంపల్లి గ్రామానికి చెందిన క్రికెట్ టీమ్‌కు ప్రథమ బహుమతి లభించింది. ఈ క్రికెట్లో అనిల్ కెప్టెన్ ఆరు పనింద్ర, బాలకష్ణ, శ్రీకాంత్ వీర రాజు సాయి చంద్ర, శ్రీను, మురళి జగదీష్ భరత్, నగేష్ ఈ క్రికెట్ టీంలో పాల్గొన్నారు. ఈ టీంని పోలంపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు అభినందించారు. సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, మండల కమిటీ సభ్యులు కంచర్ల కొండయ్య, తమ్మినేని రాంబాబు, నాగరాజు కోటేశ్వరావు పలువురు అభినందించారు.

బహుమతులందుకుంటున్న మహిళలు

విజేతలకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 26వ వార్డు రాజశేఖరరెడ్డి మహిళ సమైక్య ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు మహిళలకే ఇస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్, ఉదయభాను లను మహిళలు అందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజున్నిసా, మాజీ కౌన్సిలర్స్ పద్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్కొన్నారు.

సిడిఎస్ ఆధ్వర్యంలో బహుభాషా కార్యక్రమాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : రజతోత్సవాన్ని పురస్కరించుకుని మొదటి లిస్టెడ్ డిపాజిటరీ అయిన సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (సిడిఎస్)బహుభాషా కార్యక్రమాలను ప్రారంభించినట్లు సంస్థ చైర్‌పర్సన్ మాధవి పూరి ఒక ప్రకటనలో తెలిపారు. క్యాపిటల్ మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌లో ఇంక్లూజివిటీ, యాక్సెసిబిలిటీకి తన నిబద్ధతను తెలియచేయడానికి, అలాగే ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవలే సంస్థ రజతోత్సవ కార్యక్రమాలో ఏయే కార్యక్రమాలను నిర్వహించేది తెలియచేసినట్లు తెలిపారు.

శాంసంగ్ రిపబ్లిక్ డే సేల్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ భారీ ఆఫర్లతో రిపబ్లిక్ డే సేల్‌ను ప్రారంభించినట్లు ఎం.జి.రోడ్డు షోరూమ్ మేనేజర్ ఎం.ప్రభుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌ట్యాప్‌లు, టాబ్లెట్‌లు, వేరబుల్ వస్తువులు, శాంసంగ్ టివీలు, ఇతర డిజిటల్ ఉపకరణాలు వంటి అనేక రకాల శాంసంగ్ ఉత్పత్తులపై బంర్ ఆఫర్లు ఉన్నాయని తెలిపారు. క్యాష్‌బ్యాక్‌తో గ్రాండ్‌రిపబ్లిక్ సేల్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ ఆఫర్‌లు శాంసంగ్ డాట్‌కామ్, శాంసంగ్ షాప్ యాప్, శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లలో కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఐసిఐసిఐ ఫ్రుడెన్షియల్ ఇన్సూరెన్స్ నూతన ప్లాన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జీరో సరెండర్ ఛార్జీలతో ఐసీఐసీఐ ఫ్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన ప్లాన్‌ను ప్రారంభించినట్లు సంస్థ సెంటర్ మేనేజర్ కె.ఎస్.కె.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది మొదటి యాన్యుటీ ప్లాన్ అని కొనుగోలు చేసిన తేదీ నుండి ఎప్పుడైనా ప్రీమియంలో 100 శాతం వాపసును అందిస్తుందన్నారు. యాన్యుటీ ప్రొడక్ట్ కస్టమర్‌లకు జీవితానికి హామి ఇవ్వబడిన ఆదాయాన్ని అందిస్తుందన్నారు. ఐసీఐసీఐ ఫ్రుడెన్షియల్ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్‌లో ప్రీమియం మినహాయింపుతో జాయింట్ లైఫ్‌ను కస్టమర్‌లు ఎంచుకోవచ్చని తెలిపారు. ఇది కస్టమర్ మరణించిన సందర్భంలో అన్ని భవిష్యత్ ప్రీమియంలను మాఫీ చేస్తుందని తెలిపారు.

విజయవాడ ఆస్పత్రిలో సావిత్రమ్మకు పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జనిపల్లి శ్రీనివాసరావు తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజును విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కలిసి ఆదివారం పరామర్శించారు. తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ ఐదున్నర సంవత్సరం నుండి జనిపల్లి శ్రీనివాసరావు జైల్లో మగ్గుతున్నాడని, జగన్మోహన్ రెడ్డి సీఎం పదవిలో కూర్చుని రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నారని మండి పడ్డారు. ఒక దళితుడిని జైల్లో పెట్టించి అతనిపై కేసులు పెట్టించి ఆ కేసులు కోర్టుకు రాకుండా మేనేజ్ చేస్తున్నారని ఆరోపించారు. సావిత్రమ్మను పరామర్శించిన వారిలో జనసేన నాయకులున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.